# జిల్లా పోలీస్ శాఖలో కలవరం

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్):

జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు శాఖలో అక్రమ వసూళ్ల వ్యవహారం తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. కేటీ దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో మొదలైన ఈ గందరగోళం.. ఒక కానిస్టేబుల్ చేసిన సంచలన ఆరోపణలు, ఆత్మహత్య బెదిరింపుతో తారా స్థాయికి చేరింది. ఈ వ్యవహారం ఇప్పుడు ఉన్నతాధికారుల మెడకు చుట్టుకోవడంతో ఎస్పీ అత్యవసరంగా అంతర్గత విచారణకు ఆదేశించారు.

### వసూళ్ల వేట.. కేటీ దొడ్డి పోలీస్టేషం నుండి మొదలు

ఈ వివాదానికి ప్రధాన మూలం కేటి దొడ్డి మండలంలోని పాగుంట జాతరతో పాటు నిరంతరం జరుగుతున్న ఇసుక ట్రాక్టర్ల అక్రమ రవాణా వద్ద జరుగుతున్న అక్రమ వసూళ్ల వ్యవహారమే జిల్లాలో కీలకంగా మారిన ఈ వసూళ్లపై సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి ఆ వెంటనే, జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస్ రావ్ కఠిన చర్యలకు ఉపక్రమించారు. అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొన్న ఎస్సై బిజ్జ శ్రీనివాస్, కానిస్టేబుల్ రజని బాబులను తక్షణమే విధులనుంచి తప్పించి, ఏఆర్ కు అటాచ్ చేస్తూ ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

### ఆత్మహత్య బెదిరింపు.. ఉన్నతాధికారుల గుండెల్లో గుబులు

తనపై ఏకపక్షంగా వేటు వేయడంపై కానిస్టేబుల్ రజని బాబు తీవ్రంగా స్పందించారు. అతను సోషల్ మీడియా వాట్సాఫ్ గ్రూపు వేదికగా చేసిన పోస్టులు జిల్లా పోలీసు శాఖలో పెను ప్రకంపనలు సృష్టించాయి. “నన్ను బలిపశువును చేస్తే, అక్రమ వసూళ్లకు పాల్పడిన మరికొందరి ‘చిట్టా’ తీస్తాను. ఆ తర్వాత నేను ఆత్మహత్య చేసుకుంటాను” అంటూ కానిస్టేబుల్ రజని బాబు తన కుటుంబానికి వీడియో కాల్ చేసి చెప్పి ఓ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసి నట్టు



సమాచారం. కానిస్టేబుల్ ఆత్మహత్య బెదిరింపు తో ఈ వసూళ్ల దందా కేవలం కింది స్థాయి సిబ్బందికే పరిమితం కాలేదని, దీని వెనుక మరికొంతమంది ఉన్నతాధికారుల హస్తం కూడా ఉందనే అనుమానాలు బలపడ్డాయి. దీంతో ఈ వ్యవహారం ఉన్నతాధికారుల మెడకు చుట్టుకుంటున్నట్లు స్పష్టమవుతోంది....

### విచారణకు ఆదేశం.. తెరపైకి తేజేశ్వర్ కేసు

పరిస్థితి చేయి దాటకముందే, అక్రమాలపై పూర్తి స్థాయి విచారణకు ఎస్పీ శ్రీనివాస్ రావ్ ఆదేశించారు. పలువురు పోలీసు అధికారుల పాత్రపై విచారణ జరిపే బాధ్యతను జిల్లా అదనపు ఎస్పీ శంకర్ కు అప్పగించారు. ఈ విచారణలో నిష్పక్షపాతంగా వ్యవహరించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఎస్పీ ఆదేశించారు. ఇదే సమయంలో, ఇటీవలి కాలంలో సంచలనం సృష్టించిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో పోలీసుల దర్యాప్తు తీరుపై కూడా జిల్లా ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమ వసూళ్ల వ్యవహారంతో పాటు, ఇతర కేసుల నిర్వహణలో కూడా పోలీసు శాఖపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ప్రస్తుతం జరుగుతున్న అంతర్గత విచారణపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. అదనపు ఎస్పీ నేతృత్వంలోని విచారణ బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా, జిల్లా పోలీసు శాఖలో కీలక మార్పులు, మరికొందరు అధికారులపై చర్యలు ఉండే అవకాశం ఉందని పోలీసు వర్గాలు జిల్లా ప్రజలు భావిస్తున్నారు.

## కరాటే ఛాంపియన్ షిప్ బంగారు పతక విజేతకు అభినందనలు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

తెలంగాణా స్టేట్ బ్యూరో, దొ మ్మాటి శివ కుమార్ (శుభోదయం న్యూస్):



కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బాలంరాయికి చెందిన మంచోళ్ళ సాయికుమార్ థాయిలాండ్ లో అక్టోబర్ 28 నుంచి నవంబర్ 1 వ తేదీ వరకు నిర్వహించిన వరల్డ్ యూత్ గేమ్స్ ఛాంపియన్ షిప్ – 2025 లో భారతదేశం నుంచి కియో జపాన్ షోటోకన్ కరాటే అసోసియేషన్ ఇండియా తరపున పాల్గొన్నారు .ఆ పోటీలలో సాయి కుమార్ గారు బంగారు పతకం సాధించి ఈరోజు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారిని కోచ్ షేక్ ఖలీం గారితో పాటు కలిసి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.సాయి కుమార్ ను,వారి కోచ్ షేక్ ఖలీం గార్లను ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు మనస్పూర్తిగా అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించి, తన వంతు మాత్రమే కాకుండా ప్రభుత్వం తరపున కూడా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందేలా చూస్తానని చెప్పారు.

# బీసీ రిజర్వేషన్ల మౌన దీక్ష

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన బీసీ జేఏసీ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల కోసం పల్లె నుండి పట్నం వరకు,గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.దానిలో భాగంగా రేపు(గురువారం) పూలే,అంబెడ్కర్ విగ్రహాల ముందు బీసీల మౌన దీక్షలు చేపడుతున్నామని అన్నారు.బీసీల రాజ్యాధికారమే ధ్యేయంగా త్వరలో మండల,నియోజకవర్గాల్లో ఉద్యమం బలోపేతం చేసే దిశగా కార్యాచరణని రూపొందిస్తున్నామని అన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం 9వ షెడ్యూల్ లో చట్టబద్ధంగా చేర్చే వరకు పోరాటాలు ఆగవన్నారు.లేదంటే గ్రామ స్థాయి నుండి అన్ని కుల సంఘాలు,ప్రజా సంఘాలని కలుపుకొని రోడ్ల మీదికి



వచ్చి తెలంగాణ తరహాలో ఉద్యమాన్ని చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సాప శివరాములు,నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్ యాదవ్,పండ్ల రాజు సిద్ధిరాములు మార్కంటి భూమన్న,వెంకట్ గౌడ్ సుదర్శన్ లలిత మల్లన్న గణేష్ నాయక్,సాయి కృష్ణ రాజయ్య ఎల్లయ్య రాజేందర్ దయాకర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిర్లింగాలయంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం

రామాయంపేట(శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో కార్తీకమాసం పురస్కరించుకొని స్థానిక పాండచెరువు కట్టపైన వెలసిన శ్రీ నాగులమ్మ జ్యోతిర్లింగాలయంలో బుధవారం నాడు చౌడి రవితేజ పంతులు మరియు జ్యోతిర్లింగాల ఆలయ కమిటీ అధ్యక్షులు కోటి సత్యనారాయణ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతం,ఘనంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం తులసి కోట వద్ద 365 ఉసిరి దీపాలతో దీపారాధన జరపగా ఆ వెలుగులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడాయి. కార్తీకమాస వన భోజనాలు ఏర్పాటు చేయగా భక్తులందరు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వన భోజనాలు స్వీకరించారు.



స్థానికులు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం కార్తీకమాసంలో సాంప్రదాయంగా నిర్వహించడం ఆనందదాయకమని వారు తెలియపరచారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిడికె 11వ ఇంక్లైన్ లో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి గని మేనేజర్ తో చర్చించిన ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ గని మేనేజర్ ను కోరారు. బుధవారం ఆయన మేనేజర్ ను కలిసిన అనంతరం మాట్లాడుతూ ముఖ్యంగా గని లో పని స్థలాల్లో గాలి సరఫరా సరిగా లేకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,యాజమాన్యం మెరుగైన గాలి సరఫరా చేయకుండా కార్మికులను విధులు నిర్వహించాలని ఒత్తిడి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు, వెంటనే యాజమాన్యం స్పందించి గాలి సరఫరా మెరుగ్గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికుల కు తగినన్ని పని ముట్లు ఇవ్వడం లేదని, పని ముట్లు పూర్తి స్థాయిలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులు విధులకు వెళ్ళే సమయంలో చైర్ కారులు సరిపడా లేవని, వారు పని చేసే స్థలాలకు




వెళ్ళేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చైర్ కారుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గని మేనేజర్ స్పందించి వారంలో ఇట్టి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జి. ఎం.కమిటి సభ్యులు సిద్దమల్ల రాజు, పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు ఎం చక్రపాణితో పాటు మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పోచారం కు ధన్యవాదాలు తెలుపుతున్న కురుమ సంఘం నాయకులు

బీర్కూర్ మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో లో బీరప్ప గుడి కొరకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే పోచారం కు విన్నవించుకోగా వెంటనే బీర్కూర్ లో గుడి కొరకు 10 గుంటల భూమిని కేటాయించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా బీర్కూర్ కురుమ సంఘం నాయకులు ఎమ్మెల్యే పోచారం స్వగృహం లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి భూమి కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో కురుమ సంఘం నాయకులు మేత్రి బీరప్ప,బీరుగొండ భూమయ్య గంగాధర్, బోధన్ బీరుగొండ,పీరుగొండ,పోషిగొండ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో ఇంటింటా ప్రచారం జోరు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):



కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు బుధవారం జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో భాగంగా బోరబండ లో ఇంటింటి ప్రచారం చేపట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దల. జితేందర్, నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపి మల్లు. రవి ఎస్. సి. సెల్ రవి, సికింద్రాబాద్ కాంగ్రెస్ సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ దావా. రామలీల యూసుప్ గూడ కో ఇంచార్జి గా అక్కడ ప్రచారం చేయటం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ గెలుపును ఎప్పుడో ఖాయం చేశారన్నారు.ఈ యొక్క ప్రచారం కేవలం అత్యధిక మెజార్టీ కోసమే అని అన్నారు. ఈ యొక్క గెలుపు గ్రేటర్ హైదరాబాద్ లో మొట్టమొదట సికింద్రాబాద్ కంటోన్మెంట్ తీర్పు, జూబ్లీహిల్స్ తీర్పు రెండవది బిఆర్ఎస్ పార్టీ పతనానికి నాంది అవుతుంది అని అన్నారు.

## భూ లక్ష్మమ్మ దేవాలయంలో కార్తీక పౌర్ణమి పూజలు.

**సీనియర్ నాయకుడు డాక్టర్ నరసింహన్ కన్నన్ ఆధ్వర్యంలో అన్నదానం**

తెలంగాణ స్టేట్ బ్యూరో,దొమ్మాటి శివ కుమార్(శుభోదయం న్యూస్):



కంటోన్మెంట్ ఎనిమిదో వార్డ్ పరిధిలోని డౌటన్ బజార్ భూలక్ష్మీమ్మ దేవాలయంలో బుధవారం కార్తీక మాస ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. డాక్టర్ నరసింహన్ కన్నన్ ఆధ్వర్యములో చేపట్టిన అన్నదాన కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నరసింహాన్ కన్నన్ మాట్లాడుతూ.. ప్రతి పౌర్ణమి నీ పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారి అనుగ్రహంతోనే ప్రతి నెల అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యువ నాయకులు అరవింద్, నరసింహన్ కనిష్క, గాంధీ, శేఖర్, బాలరాజ్, నరేందర్, కన్నా, పూర్ణ చందర్,సతీష్,రజినీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తపై వినూత్న పద్ధతిలో సందేశం

ఘట్కేసర్(శుభోదయం న్యూస్):




ఘట్కేసర్ చెత్త రోడ్లపై వేయొద్దంటూ వినూత్న పద్ధతి లో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆద్వర్యం లో ఫ్లెక్సి ఏర్పాటు చేశారు. రోడ్లపై చెత్త వేస్తే పర్యావరణానికి హనితో పాటు అంటు వ్యాధులు ప్రభలుతాయని చెత్త వేయడానికి రోడ్డేమి చెత్త కుండి కాదంటు ఫ్లెక్సి ఏర్పాటు చేసి కొత్త ఆలోచనతో ప్రజలలో అవగాహన పెంపొందించారు. ఇలా ఫ్లెక్సి ఏర్పాటు చేసి ప్రజలు ఆలోచించేలా చేసిన ఆర్గనైజేషన్ సభ్యులను పలువురు అభినందిస్తున్నారు.

